సాక్షి 24/7
తమిళనాడు
TAMILNADU
మంగళవారం । 26 । సెప్టెంబర్ । 2023

## మారథాన్ విజేతగా నిలిచిన విద్యార్థికి ప్రశంసలు



కొరుక్కుపేట: చెన్నై వేదికగా మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి శతజయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన కలైంజర్ కరుణానిది మారథాన్ 2023-24 పోటీల్లో 5 కిలో మీటర్ల విభాగంలో సెయింట్ జోసెఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థి పి.అజయ్ కుమార్ విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి రెండు గ్రాముల బంగారు నాణెం, మెడల్, సర్టిఫికెట్ కైవసం చేసుకున్నాడు. అతన్ని సోమవారం కళాశాలలో చైర్మన్ బాబు మనోహరన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశి అభినందించారు.

290923

all PSG